నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబ్‌నగర్ నారాయణపేట

శనివారం 14 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 14, 2023
MAHABUBNAGAR NARAYANPET
పేజీలు : 12 PAGES




పెద్దబావితండాలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని ఎత్తుకొని డ్యాన్స్ చేస్తున్న యువకులు

## మాయమాటలు నమ్మితే మోసపోతాం

- కాంగ్రెస్, బీజేపీ దొందూదొందే..
- పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలి
- 8న సీఎం కేసీఆర్ సభకు భారీగా తరలిరావాలి
- జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

8



సెంటర్ స్ప్రెడ్‌లో..

# టికెట్లపై తలో'చేయి'

## ఉమ్మడి జిల్లా కాంగ్రెస్‌లో సిగపట్లు

- పార్టీలో భగ్గుమంటున్న వర్గవిభేదాలు
- పార్టీలో పెరుగుతున్న ఆశావహులు
- అధిష్టానం తీరుపై భగ్గుమన్న నాగం
- నా తడాఖా చూపుతానని సవాల్
- ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానన్న జగదీశ్వర్‌రావు అల్టిమేటం జారీ
- మక్తల్, నారాయణపేట, గద్వాల టికెట్లు స్థానికులకే ఇవ్వాలని పట్టు
- పాలమూరులో బీసీలకు ఇవ్వకుంటే అంతుచూస్తామని హెచ్చరిక
- టికెట్లు అమ్ముకుంటున్నారని అధిష్టానంపై శ్రేణుల ఫైర్
- మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని హెచ్చరికలు

కాంగ్రెస్ పార్టీలో ఇంకా అభ్యర్థులు ఖరారు కాకపోవడంతో నేతల వ్యవహారం తలో'చేయి'గా మారింది. ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీ ప్రకటించినా.. అభ్యర్థుల ఎంపికకు ఇంకా కసరత్తు కొనసాగుతున్నది. దీంతో పార్టీలో రోజురోజుకూ ఆశావహులు పెరుగుతున్నారు. టికెట్ వస్తుందో.. లేదో అన్న మీమాంసలో వారికున్న మార్గాల్లో లాబీయింగ్‌కు పాల్పడుతున్నారు. ముందుగానే నాకంటే.. నాకంటూ.. నేతలు ప్రచారం చేస్తుండడంతో టికెట్ల లొల్లి తారాస్థాయికి చేరింది. అయితే ముందు నుంచి పార్టీని నమ్ముకొని నేతలను కాదని ఇతర పార్టీల నుంచి వచ్చిన జంప్ జిలానీలకు సీట్లు కేటాయిస్తారన్న వార్తలతో భగ్గుమంటున్నారు. టికెట్లు లోలోపలే అమ్ముకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అధిష్టానం తీరుపై నాగం జనార్దన్‌రెడ్డి భగ్గుమనగా.. టికెట్ కేటాయించకుంటే కొల్లాపూర్ నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని జగదీశ్వర్‌రావు అల్టిమేటం జారీ చేశారు. మక్తల్, నారాయణపేట, గద్వాల టికెట్లు స్థానికులకు, పాలమూరు నుంచి బీసీలకు ఇవ్వాలని శ్రేణులు పట్టుబట్టాయి. ఆశించిన స్థాయిలో టికెట్ల కేటా'యింపుగా' లేకుంటే పార్టీని నమ్ముకున్న వారంతా మూకుమ్మడి రాజీనామాలు చేస్తామని హెచ్చరిస్తున్నారు. ఇలా కాంగ్రెస్‌లో టికెట్ల కోసం కుంపటి రగులుతున్నది.

– మహబూబ్‌నగర్, అక్టోబర్ 13 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



ఎమ్మెల్యే ఆల సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన తాటిపర్తి మైనార్టీలు

## అభివృద్ధిని చూసే చేరికలు

- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి
- 150 మంది బీఆర్‌ఎస్‌లో చేరిక

8

## మహబూబ్‌నగర్, పేట ఎస్పీలుగా శ్రీహర్షవర్ధన్, యోగేశ్‌గౌతమ్

2018 సంవత్సరంలో ఐపీఎస్‌లుగా నియమితులైన శ్రీహర్షవర్ధన్, యోగేశ్‌గౌతమ్ మహబూబ్‌నగర్, నారాయణపేట నూతన ఎస్పీలుగా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.

8



పాలమూరు యూనివర్సిటీలో బతుకమ్మ ఆడుతున్న అధ్యాపకులు, విద్యార్థినులు

# పూల పండుగొచ్చింది

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ ఇక ఊరూరా పాటల సందడి మొదలు కానున్నది. సంప్రదాయబద్ధంగా పట్టుచీరలతో అందంగా ముస్తాబైన తెలంగాణ పడతులు తమకే సొంతమైన బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించుకోనున్నారు. ప్రతి ఏడాది ఆడపడుచులంతా ఆతృతతో ఎదురుచూసే బతుకమ్మ పండుగ శనివారం నుంచి ప్రారంభం అవుతోంది. సమైక్య పాలనలో ప్రాభవం కోల్పోయిన పండుగకు స్వరాష్ట్రంలో గుర్తింపు ఇచ్చిన సర్కారు పల్లెలు, పట్టణాల్లోనూ అధికారికంగా నిర్వహిస్తున్నది. తొమ్మిది రకాల పూలతో చేపట్టే బతుకమ్మలతో ప్రకృతి పండుగగా పిలుచుకొనే తెలంగాణ పండుగ కావడం విశేషం.అయితే ఇప్పటికే విద్యాసంస్థల్లో వేడుకలు షురూ అయ్యాయి. శుక్రవారం పాలమూరు యూనివర్సిటీలో విద్యార్థులు బతుకమ్మ ఆడారు.

– నాగర్‌కర్నూల్ (నమస్తే తెలంగాణ)/కల్వకుర్తి, అక్టోబర్ 13

- ఆడపడుచులకు అపూర్వ గౌరవం
- నేటి నుంచి ఊరూరా ఉత్సవాలు
- తొమ్మిది రోజుల పాటు నిర్వహణ
- చీర సారెలు పెట్టిన ప్రభుత్వం
- నేడు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభం
- 22న సద్దుల బతుకమ్మ ముగింపు
- పీయూలో ముందుగానే మొదలైన వేడుకలు



సెంటర్ స్ప్రెడ్‌లో..